పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ

Printed at: Sai Srinivasa Printers, Ph: 23392566




# ప్రగతి పథంలో పురపాలక సంస్థలు









# ప్రగతి పథంలో పురపాలక సంస్థలు

- ఆంధ్రప్రదేశ్‌లో 7 మునిసిపల్ కార్పోరేషన్లు, 110 మునిసిపాలిటీలు కలవు. అనగా మొత్తము 117 పురపాలక సంస్థలు కలవు. 2001 జనాభా లెక్కల ప్రకారము ఆంధ్ర ప్రదేశ్‌లోని పట్టణ జనాభా 2,05,03,597. ఇది రాష్ట్ర జనాభా మొత్తములో 27.08 శాతము ఉన్నది. 117 పురపాలక సంస్థలలో మాత్రము 1,78,09,067 జనాభా కలదు.
- అర్బన్ విజన్-2020 ప్రకారము 2020 సంవత్సరము నాటికి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నగరాలు మరియు పట్టణాలు ప్రణాళికాబద్ధముగానూ, ఆర్థిక పరిపుష్టిని పొంది, సాంఘీకంగా న్యాయబద్ధమైన పరిస్థితులు కలిగి, ఆరోగ్యకరమైన వాతావరణమును కలిగి, చక్కని సంస్కృతి, స్నేహ వాతావరణంతో నివాస యోగ్యముగా ఉండగలవు.
- అర్బన్ విజన్ - 2020ని సాధించుటకు అనుకూలమైన గమ్యాలు నిర్దేశించుకొని తదనుగుణంగా అన్ని పురపాలక సంస్థలు ప్రధానంగా గత నాలుగేళ్లనుండి ప్రణాళికాబద్ధముగా పని చేయుచున్నవి.
- గతములో అనగా సుమారు అయిదేళ్లముందు 80 శాతం పురపాలక సంఘాలు అభివృద్ధి పనుల మాట అటుంచి కనీసము సిబ్బంది జీతభత్యములను సకాలంలో చెల్లించలేకున్నవి. మరియు కోట్లలో ఏ.పి. ట్రాన్స్‌కోకు, విద్యుత్ బకాయిలును, హడ్కో, ఎల్.ఐ.సి. తదితర సంస్థలకు ఋణ బకాయిలను తీర్చలేని విధముగా పురపాలక సంస్థల ఆర్థిక పరిస్థితి క్షీణించినది. మరియు ఏళ్ల తరబడి అకౌంట్లు పూర్తి చేయబడలేదు.
- కాని గత అయిదేళ్లనుండి అనగా 1998 - 99 సంవత్సరమునుండి పురపాలక సంస్థలలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల వలన, మరియు పరిపాలనా యంత్రాంగాన్ని ప్రజలకు చేరువలోనికి తెచ్చుటకు చేపట్టిన పరిపాలనా మార్పుల వలన మరియు పురపాలక సంస్థల యంత్రాంగము యొక్క పని సామర్థ్యాన్ని పెంచుటకు అవసరమైన

చర్యల వలన, పురపాలక సంస్థల పనితీరులో మెరుగుదల మరియు వాటి ఆర్థిక స్థితిలో అభివృద్ధి స్పష్టంగా గుర్తించబడగలిగినవి.

**రాష్ట్రములోని నగరపాలక సంస్థలు మరియు పురపాలక సంఘాలలో ప్రధానముగా చేపట్టబడిన ఆర్థిక సంస్కరణలు మరియు వాటి ఫలితములు ఈ దిగువ సూచించబడినవి.**

- **పురపాలక సంస్థలు వాటికున్న ఆదాయ వనరులన్నింటినీ పూర్తిగా వినియోగించుకొనుట** అనగా పన్ను ఎగవేతను అరికట్టుట, పన్నుల రివిజన్, అవసరమైన చోట ఫీజులను, త్రాగు నీటి సరఫరా మొదలగు సర్వీసులపై వినియోగ చార్జీలను సవరణ చేసుకొనుట ద్వారా వాటి స్వంత వనరులను గణనీయంగా పెంచుకొనడము జరిగినది.

  ఈ సంస్కరణల వలన 1995-96వ సంవత్సరము అన్ని పురపాలక సంస్థల స్వంత వనరులు 318.80 కోట్ల రూపాయలు కాగా, 2002-2003 సంవత్సరమునకు 856.59 కోట్ల రూపాయలకు పెరిగి మొత్తము మీద 169 శాతము అభివృద్ధి సాధించడమైనది.

- **పురపాలక సిబ్బంది జీతభత్యములకగు ఖర్చును తగ్గించి తద్వారా అభివృద్ధి పనులపై ఖర్చును పెంచుట.** పారిశుధ్యము, వీధి దీపముల నిర్వహణ, పార్కుల నిర్వహణ, తదితర వాటిని ప్రైవేటీకరణ చేయుట ద్వారా సిబ్బంది జీత భత్యముల ఖర్చును తగ్గిస్తూ సదరు సర్వీసు నిర్వహణలో నాణ్యతను మెరుగుపరచడమైనది. గత మూడేళ్ల నుండి ఇప్పటి వరకు ఖర్చులో సుమారు 31 శాతము ప్రైవేటీకరణ చేయడమైనది.

  ఈ చర్యవలన 1994-95 వ సంవత్సరములో మొత్తము ఖర్చులో 31.04 శాతము సిబ్బంది జీతభత్యముల నిమిత్తము కాగా, ఇది 2002-2003 సంవత్సరమునకు 22.15 శాతమునకు తగ్గినది.

- **కేపిటల్ అభివృద్ధి పనులపై హెచ్చు శాతము ఖర్చు చేయుట:**

  పై కారణముల వలన, మరియు గత అయిదేళ్లలో విడుదలైన అధిక ప్లాను గ్రాంటుల





మూలంగా పురపాలక సంస్థలలో కొత్త రోడ్లు, క్రొత్త డ్రైనులు, కొత్త వీధి దీపాలు, కొత్త బిల్డింగులు, తదితర కేపిటల్ పనులపై హెచ్చు శాతము ఖర్చు చేయుటకు వీలు పడినది.

1994-95వ సంవత్సరములో కేపిటల్ పనులమీద కేవలము 63.57 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా 2002-2003 సంవత్సరములో 468.63 కోట్ల రూపాయలు ఖర్చు చేయుట జరిగినది. అంటే కేపిటల్ పనులపై 637 శాతము వృద్ధి సాధించబడినది. **ఇది పురపాలక సంస్థల అభివృద్ధిని ప్రతిబింబించే ప్రగతి సూచిక.** ఇదే విధంగా పెరిగిన పురపాలక ఆస్థుల నిర్వహణ ఖర్చు కూడా 1994-95 లో 53.29 కోట్ల రూపాయల నుండి 2002-2003 సంవత్సరానికి 713.01 కోట్ల రూపాయలకు పెరిగింది.

- **అనవసర ఖర్చులను నియంత్రించుట ద్వారా పురపాలక సంస్థలు పెట్టే మొత్తము ఖర్చును అదుపులో పెట్టుట**

  పురపాలక సాంకేతిక విభాగము చేసే ఎస్టిమేట్లపై, డిజైనులపై సమర్థవంతమైన చెకింగ్ చేయుట ద్వారా మరియు కొన్నింటిలో ప్రజా ఎస్టిమేట్ల ద్వారా చాలా వరకు దుబారా ఖర్చు నియంత్రించుట జరుగుచున్నది.

- **నిరుపయోగంగా పడి ఉన్న మునిసిపల్ ఆస్తులను సద్వినియోగము చేయుట**

  అనగా రోడ్ల ప్రక్కనున్న మునిసిపల్ ఖాళీ స్థలాలపై 'గుడ్‌విల్ ఆక్షన్', బ్యాంకులతోనూ తదితర వాటి ద్వారా షాపు రూములు కట్టించి మునిసిపాలిటీలకు ఆదాయ వనరులను పెంచుట జరిగినది.

- **త్రాగు నీటి సరఫరాపై పురపాలక సంస్థలు చేపట్టే ఖర్చును తిరిగి పూర్తిగా రాబట్టుట:** నీటిసరఫరా సర్వీస్ చార్జీలను సవరణ చేయుట మరియు పైపు లైన్ల లీకేజీలను పూర్తిగా అరికట్టుట ద్వారా నీటి సరఫరాపై పెట్టు ఖర్చును తిరిగి రాబట్టుటకు తగు చర్యలు తీసుకొనబడినవి. అయితే స్లమ్ ఏరియాలలో అవసరమైన చోట పబ్లిక్ ట్యాపులను వేయుట మరియు పట్టణ పేదలకు సగం రేటుకే ట్యాపులను

మంజూరు చేయుట జరుపుతూ, మొత్తము ఖర్చును అనగా ఓ అండ్ యమ్. ఖర్చును తిరిగి రాబట్టుటకు చర్యలు తీసుకొనబడినవి. తద్వారా 1995-96 లో 38 శాతము ఉన్న రికవరీ 2002-2003 సంవత్సరానికి 60 శాతమునకు పెరిగినది.

- మరియు పురపాలక పరిపాలనా రంగములో ఈ క్రింది సంస్కరణలు తేబడినవి:
  - నిర్ణీత కాలవ్యవధిలో ప్రజలకు మెరుగైన పౌరసేవలను అందించుటకు అన్ని పురపాలక సంస్థలలో పౌరసేవా కేంద్రములను మే 2001 నుండి ఏర్పాటు చేయడమైనది. ప్రజలకు ఏదేని పౌరసేవలలో జాప్యం జరిగినచో మునిసిపాలిటీ ప్రతి ఒక్క రోజు ఆలస్యమునకు 50 రూపాయల చొప్పున అపరాధ రుసుము చెల్లించు విధముగా ఏర్పాటు చేయటం జరిగినది.
  - వృత్తి పన్ను వసూలు పెంపుదలకోసం వాణిజ్య పన్నుల శాఖతో కలిసి సర్వే చేసి అన్ని ట్రేడ్స్‌ను నమోదుచేసి వృత్తిపన్ను డిమాండ్‌ను పెంచటం జరిగింది.
  - అన్ని స్థానిక సంస్థలలో 238, ఇ-సేవా కేంద్రములను నిర్మించి ఇ-గవర్నెన్స్‌లో ముందంజలో ఉన్నవి.
  - స్థానిక సంస్థలలో రికార్డులను కంప్యూటరీకరణ చేయించి సరియైన సమాచారమును అందించుటలో ఈ స్థానిక సంస్థలు పురోగతిలోనున్నవి.
  - స్థానిక సంస్థలలో పనిచేసే అధికారుల పని సామర్థ్యమును మరియు అనధికారులకు మున్సిపల్ చట్టము మరియు స్కీములపై అవగాహనను పెంపొందించుటకు డా॥ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రములోను, ఉస్మానియా రీజనల్ సెంటర్‌లోను తరుచు శిక్షణా కార్యక్రమములు చేపట్టుట జరుగుచున్నది.
  - మేయర్లు/చైర్‌పర్సన్స్/కమీషనర్లు ప్రజలతో ముఖా - ముఖి కార్యక్రమములను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం జరుగుచున్నది.
  - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మునిసిపాలిటీల పరిస్థితులను సమీక్ష చేయడం





జరుగుతున్నది. దీని కారణమున అధికారులు తమ కార్యాలయంలోనే ఉండి పై అధికారుల ఆదేశములను తీసుకొని వాటిని సమర్థవంతంగా అమలు చేయుట సాధ్యపడుచున్నది. పురపాలక సంస్థల పనితీరులో చాలా అభివృద్ధి కనపడినది.

  - పురపాలక సంస్థల మరియు పురపాలక అధికారుల నుండి క్రింది స్థాయి ఉద్యోగుల యొక్క పని సామర్థ్యాన్ని ప్రతినెలా మదింపుచేసుకొని వారికి తగు సూచనలు ఇచ్చుటకు అభివృద్ధి సూచికలను ప్రవేశపెట్టి నెలకొకసారి సమీక్షచేయటం, పురపరిపాలానా శాఖలో సమర్థవంతంగా జరుగుచున్నది.
  - మహిళా శక్తిలో భాగంగా గత 5 సంవత్సరాలలో 60,000 పొదుపు సంఘాలను మరియు 11,000 డ్వాక్రా గ్రూపులను స్థాపించడం జరిగింది.
  - 165 డ్వాక్రా గ్రూపులకు ఎస్.జె. ఎస్. ఆర్. వై. పథకంలో భాగంగా 75 మునిసిపాలిటీలలో పారిశుధ్య పనులను చేపట్టుటకు ట్రాక్టర్లను సమకూర్చటం జరిగినది.

- ఎ.పి.యు.యస్.పి. ప్రాజెక్టు క్రింద 32 - క్లాస్ 1 పట్టణములలో అదనంగా ఈ క్రింది సంస్కరణలు ప్రవేశపెట్టబడినవి
  - పేదరిక నిర్మూలన కోసం మునిసిపల్ ఆక్షన్ ప్లాన్ ఫర్ పావర్టీ రిడక్షన్ (మ్యాప్)
  - పురపాలక ఆస్థులను కట్టుదిట్టముగా పరిరక్షించుట
  - ఇంజనీరింగ్ మరియు టౌన్ ప్లానింగ్ విభాగములకు మెరుగైన పరికరాలను సమకూర్చుట.
  - కమ్యూనికేషన్ సౌకర్యములను అధునాతన పరుచుట ( అనగా వైర్‌లెస్ సెట్లు, ఇంటర్‌కాంలను ఏర్పాటు చేసుకొనుట)
  - ఆరోగ్యపరమైన చర్యలను గురించి అవగాహన కల్పించుట

- కొనుగోలులో సూచనలు - టెండర్ల విధానములో మార్పు ఆలస్యముగా చేసిన పనులకు అపరాధములు విధించుట
- త్వరగా పనులు పూర్తి చేసిన వారికి బోనసులు ఇచ్చుట
- మూడవ వ్యక్తి ద్వారా నాణ్యత నిర్ధారణ - నూటికి నూరుశాతం నీటిసరఫరా పైపులను హైడ్రాలిక్ పరీక్షలు చేయుట - ఈ సందర్భముగా శిక్షణను ఇచ్చుట
- 2,50,000 విలువ కంటే తక్కువ ఉన్న పనులకు కమ్యూనిటీ కాంట్రాక్టు సిస్టం ద్వారా చేయించుట
- ప్రజా అంచనాలు, సామూహిక పనులు చేయించుట
- మురుగు కాలువలు, మంచినీటి సరఫరా, లీకులను గుర్తించే అవగాహన కలిగియుండుట
- భౌగోళిక సమాచారం కలిగియుండుట
- సాంకేతికపరమైన సహాయము మరియు సవివరమైన అవగాహన కలిగియుండుట
- ఆర్థిక వనరుల పెంపుదలకు శిక్షణ (ఆస్తి పన్ను కాకుండా) మరియు ఖర్చును నియంత్రించుట

## కొన్ని నగర పాలక సంస్థలలో చేపట్టిన అదనపు సంస్కరణలు

- వ్యక్తిగత ఆస్తి పన్ను మదింపు అనగా 'సెల్ఫ్ అసెస్‌మెంట్' హైదరాబాద్ కార్పోరేషన్ పరిధిలో అమలు పరచబడింది.
- పన్ను రాయితీలలో బాండ్లు జారీచేయుట - హైదరాబాద్ కార్పోరేషన్ వారు 2001-02లో 85 కోట్ల బాండ్లు జారీచేసినారు.
- హైదరాబాద్ కార్పోరేషన్‌లో ఎక్రూయల్ బేస్‌డ్ ఎకౌంటింగ్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పద్ధతిలో డబుల్ ఎంట్రీ ద్వారా అకౌంట్సు వేయబడును.





- హైదరాబాద్ కార్పోరేషన్‌లో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాలలో ఇంపేక్టు ఫీజు ప్రవేశపెట్టడం జరిగినది. తద్వారా అభివృద్ధి పనుల నిమిత్తం దీనిని వాడుట జరుగుచున్నది.
- హైదరాబాద్ కార్పోరేషన్‌లో సిటీ డెవలప్‌మెంటు ఫండు ఏర్పాటు చేయడం జరిగినది. విశాఖపట్టణం కార్పోరేషన్ పరిధిలో ఈ సౌకర్యము ద్వారా ప్రజలకు చక్కని సేవలను అందించుచున్నారు.
- వ్యర్థ పదార్థములనుండి ఎరువులను తయారు చేయుట విజయవాడ కార్పోరేషన్‌లో ఎక్సెల్ ప్లాంట్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగినది.
- హైదరాబాద్ కార్పోరేషన్ మరియు విశాఖ కార్పోరేషన్‌లలో పారిశుధ్యము మరియు వీధి దీపములను ప్రైవేటు వశం చేయుట జరిగింది.

## మరియు తక్కువ గ్రేడ్ మునిసిపాల్టీలలో కూడా కార్పోరేషన్‌లలోను, క్లాస్-1 పట్టణములలోను చేపట్టిన సంస్కరణలను ప్రవేశపెట్టుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి.

- వ్యర్థ పదార్థములను తరలించుటకు లాండ్‌ఫిల్ స్థలములు మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు ప్లాంటుల నిర్మాణమునకు చర్యలు తీసుకోబడుచున్నవి.
- మాప్ పథకం క్రింద ఆర్థిక వనరులను అభివృద్ధి చేసుకొనుటకు చర్యలు గైకొనుట జరుగుచున్నది.

## ముఖ్యముగా గత రెండేళ్లలో అన్ని పురపాలక సంస్థలకు ఆర్థిక పరిపుష్టి కలుగజేయుటకు ఈ క్రింది చర్యలు తీసుకొనబడినవి

- నగరపాలక సంస్థలు, పురపాలక సంఘములు వివిధ సంస్థలకు మరియు వ్యక్తులకు 31-3-2003 వరకు ఇవ్వవలసిన అప్పులను పరిష్కరించడమైనది.
- ఎ.పి. ట్రాన్స్‌కోకు తీర్చవలసిన బకాయిలు 476.38 కోట్ల రూపాయలను

చెల్లించడం జరిగినది.

- ILCS/WSS/UGDS/IDSMT స్కీముల క్రింద తీసుకున్న అసలు మొత్తం 476.38 కోట్ల రూపాయలు HUDCO కు చెల్లించడమైనది.
- నీటి సరఫరా స్కీము క్రింద L.I.C. నుండి తీసుకున్న అప్పు క్రింద రూ॥ 16.79కోట్లు చెల్లించడమైనది.
- 59 పురపాలక సంఘములకు సంబందించి, ILCS/WSS/UGDS/IDSMT స్కీముల క్రింద తీసుకున్న అసలు బకాయిల మొత్తము 22.57 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగినది.
- 38 పురపాలక సంఘములకు సంబంధించి నీటీ సరఫరా స్కీము క్రింద తీసుకొన్న ఋణము యొక్క అసలు 7.93 కోట్ల రూపాయలు చెల్లించడమైనది. మిగిలిన 7 పురపాలక సంఘములు చెల్లించవలసిన అసలు బకాయి వచ్చే ఆర్థిక సంవత్సరములలో తీర్చుటకు ఏర్పాటు చేయబడినది.
- ఋణముగా ILCS/WSS/UGDS/IDSMT స్కీముల క్రింద 12 పురపాలక సంఘములు తీసుకొన్న అసలు బకాయి 11.92 కోట్ల రూపాయలు స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు వారికి చెల్లించడమైనది. సదరు బ్యాంకుకు ఏ విధమైన మొత్తములు బకాయిలు లేవు.
- 65 పురపాలక సంఘములకు బకాయి పింఛను చెల్లించుటకుగాను 34.48 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగినది.
- మొట్ట మొదటిసారిగా 26 పురపాలక సంఘములకు ఆఫీసు భవనములు కట్టుకొనుటకు 7.80 కోట్ల రూపాయలు చెల్లించడమైనది.





- వివిధ ప్రభుత్వ శాఖలకు, కార్పోరేషన్లకు చెల్లించవలసిన బకాయిల పరిష్కారము కొరకు 73.33 కోట్ల రూపాయలు విడుదల చేయడము జరిగినది.
- వివిధ పురపాలక సంఘములకు నాన్‌ప్లాన్ గ్రాంటు క్రింద అభివృద్ధి పనులు చేపట్టుటకు 323.78 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగినది.
- స్వర్ణజయంతి షహారి రోజ్‌గార్ యోజన పథకం క్రింద వివిధ పురపాలక సంఘములకు 126.04 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగినది.

**మరియు ఈ క్రింది పథకముల క్రింద అభివృద్ధి పనులు చేపట్టుటకు వివిధ పురపాలక సంఘములకు వాటికెదురుగా చూపిన మొత్తములను ఇవ్వడం జరిగినది.**

| | | |
|---|---|---|
| N.S.D.P. (జాతీయ మురికి వాడల అభివృద్ధి పథకం) | : | 205.08 కోట్లు |
| E.I.U.S. (పరిసరాల అభివృద్ధి పథకం) | : | 4.05 కోట్లు |
| C.S.B.(స్కూల్ బిల్డింగ్ గ్రాంటు) | : | 7.50 కోట్లు |
| ప్రభుత్వ భవనములకు చెల్లించవలసిన ఆస్తిపన్ను బకాయిలు | : | 41.50 కోట్లు |
| ఏ.పి. ట్రాన్స్‌కో భవనములకు చెల్లించవలసిన ఆస్తిపన్ను బకాయిలు | : | 10.85 కోట్లు |
| గౌ॥ ముఖ్యమంత్రిగారు వాగ్దానము చేసిన పనులు వివిధ పురపాలక సంఘములలో చేపట్టుటకు | : | 50.89 కోట్లు |
| మొట్టమొదటిసారిగా పౌరుల సౌకర్యార్థం 238 ఇ-సేవా సెంటర్లు నిర్మించుటకు | : | 21.80 కోట్లు |

◆ **నగరపాలక సంస్థలలోను, పురపాలక సంఘములలోను ప్రవేశపెట్టిన కంప్యూటరైజేషన్ వివరములు:**

- గత సంవత్సరములో మొత్తము 116 నగరపాలక సంస్థలు పురపాలక సంఘములలో, 1200 సంవత్సరముల చేతి వ్రాతల రికార్డులను అప్‌డేట్ చేయడం జరిగినది.
- లోకల్ ఫండ్ ఆడిట్ శాఖవారు 500 సంవత్సరముల ఆడిట్ అకౌంట్‌లను ఆడిట్ చేసినారు. ఉదాహారణకు బాపట్ల పురపాలక సంఘములో 21 సంవత్సరముల అకౌంట్లను ఆడిట్ చేయడం ద్వారా 100 శాతం ఆడిట్ చేయడము జరిగినది. అదేవిధముగా మల్కాజిగిరి పురపాలక సంఘములో కూడా గత 13 సంవత్సరముల అకౌంట్లు ఆడిట్ జరిపించి 100 శాతము సాధించడం జరిగింది.
- 75 లక్షల రికార్డులను కంప్యూటర్లలో చేర్చుట జరిగింది.
- 15 సాఫ్ట్‌వేర్ ప్యాకేజీల క్రింద, ఆర్థిక అకౌంట్లు, ప్రాజెక్టు పనులు, పన్నులు, పన్నేతరముల వసూళ్లు మొదలగునవి డాటాలు ఎక్కించడం పూర్తి చేయడం జరిగింది.
- 25 కోట్ల ఖర్చుతో అన్ని నగరపాలక సంస్థలలోను, పురపాలక సంఘములలోను హార్డ్‌వేర్ కొనడము జరిగింది. ఇది సెప్టెంబర్ నుండి వాడుకలోనికి వచ్చును.
- బి.ఎస్.యన్.యల్. కంపెని 82.04 లక్షల ఖర్చుతో అన్ని నగరపాలక సంస్థలలోను, పురపాలక సంఘములలోను, నెట్ వర్కింగ్ చేయుటకు చేపట్టింది.

◆ **ఇ-సేవా సెంటర్లు:**

అన్ని నగరపాలక సంస్థలలోను, పురపాలక సంస్థలలోను, 238 ఇ-సేవా సెంటర్లు ప్రారంభించుటకు చేపట్టడం జరిగింది. ఇప్పటి వరకు 164 ఇ-సేవా సెంటర్లు








స్థాపించడం జరిగింది. వాటిని ఐ.టి. శాఖకు అప్పగించడము జరిగింది. 71 ఇ-సేవా సెంటర్లు ఆగష్టు నెలలోను మిగిలినవి సెప్టెంబర్ 2003 నెలలో పూర్తి అవుతాయి.

◆ **ఇటీవల మంజూరు అయిన 300 కోట్ల రూపాయల ఋణమునుండి త్వరలో చేపట్టబడే అభివృద్ధి పనులు:**

- 114 నగర పాలక సంస్థలకు, పురపాలక సంఘములకు 300 కోట్ల రూపాయలను త్వరలో ఈ క్రింది అభివృద్ధి పనులు చేపట్టుటకు మంజూరు చేయుటజరుగుచున్నది.

  పారిశుధ్యము
  రోడ్లు
  మురికివాడ కాలువలు, వాన నీటి కాలువలు
  షాపులు, షాపుల సముదాయాలు
  ఉద్యానవనములు, ఆట స్థలములు
  అధునాతన వీధి దీపాలు
  రోడ్లు వెడల్పు చేయుట

◆ **100 కోట్ల పన్నులేని మున్సిపల్ బాండ్లపై ప్రతిపాదనలు**

పన్నులేని 100 కోట్ల రూపాయల మున్సిపల్ బాండ్లను అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొదించబడినవి.

◆ **మరుగుదొడ్ల పథకం - వివరాలు**

33 పట్టణాలలో ఈ పథకం పూర్తి అయినది.

81 పట్టణములలో ఈ పథకం క్రింద పనులు జరుగుచున్నవి.

4.17 లక్షల మరుగుదొడ్లు, 171.34 కోట్ల రూపాయలతో పూర్తిచేయబడినవి.

5 లక్షల మరుగుదొడ్లు 82 పట్టణములలో 250 కోట్ల రూపాయల ఖర్చుతో మంజూరు చేయబడినవి. వీటిలో 7000 మరుగుదొడ్లు పురపాలక, ప్రభుత్వపు పాఠశాలలో నిర్మించుటకు కలవు.

300 సామూహిక మరుగుదొడ్లు, 3000 సీట్లతో 12 కోట్ల రూపాయల ఖర్చుతో మంజూరు చేయడమైనది.

- **డంపర్ ప్లేసర్స్ ప్రాజెక్టు:**

పారిశుధ్యక్రమీకరణలో బాగంగా 82 పురపాలక సంఘములలో 10.33 కోట్ల వ్యయంతో 105 డంపర్ ప్లేసర్స్ మరియు 1575 డస్ట్‌బిన్స్ ప్రవేశపెట్టడం జరిగినది.

- **ఫాగింగ్ మెషిన్స్**

110 మునిసిపాలిటీలు మరియు 4 కార్పోరేషన్లలో వాహనములపై ఫాగింగ్‌మెషిన్లను ఏర్పాటుచేసి వాటిని "డ్వాక్రా" గ్రూపులలోని స్వయం ఉపాధి పథకములలో భాగంగా స్వర్ణజయంతి షహరీ రోజ్‌గార్ యోజన పథకం ద్వారా ఇచ్చుటకు తగిన చర్యలు తీసుకోవటం జరుగుచున్నది.

- **గోదావరి పుష్కరములు:**

గోదావరి పుష్కరములను పురస్కరించుకొని రాష్ట్రములోని రాజమండ్రి, కొవ్వూరు, నరసాపూర్, మంచిర్యాల మునిసిపాలిటీలకు 25.40 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగినది. పుష్కరములు నిర్వహించే దినములలో త్రాగునీరు, పారిశుధ్యము, లైటింగ్, రోడ్లు, డ్రైనులు, మరుగుదొడ్లు, పార్కుల సుందరీకరణ తదితర సౌకర్యములను కల్పించుటలో పై పురపాలక సంస్థలు కృతకృత్యమైనవి.

- **మునిసిపాలిటీలలోని మంచినీటి పథకముల పరిస్థితి:**

రాష్ట్రములోని 110 మునిసిపాలిటీలు 6 కార్పోరేషనలలో, మంచినీటి సరఫరాను సదరు స్థానిక సంస్థలు నిర్వహించు చున్నవి. హైద్రాబాద్, సికింద్రాబాద్ మరియు





చుట్టు ప్రక్కల గల 10 మునిసిపాలిటీలకు నీటిసరఫరాను హైద్రాబాద్ మహానగర మంచినీరు మరియు మురుగునీటి పారుదల బోర్డు చేపట్టుచున్నది.

రాష్ట్రములోని గత 7 సం॥రాలుగా అనగా 1997 నుండి 100 మునిసిపాలిటీలు మరియు 6 కార్పోరేషన్లలో చేపట్టబడిన పథకముల వివరములు ఈ క్రింది విధముగా నున్నవి.

| వ. సం. | స్కీంపేరు | ప్రతిపాదించిన స్కీములు | పూర్తిచేసిన స్కీములు | పూర్తిచేసిన స్కీముల విలువ | అదనపు నీటిసరఫరా సిస్టంను పూర్తిచేసిన తరువాత చేపట్టినది | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1. | మాస్టర్ ప్లాన్ ఫేజ్ - 1 | 3 | 3 | 6.59 | 36.86 ఎమ్.ఎల్.డి. | |
| 2. | ప్లాన్ స్కీమ్స్ | 10 | 10 | 37.75 | 85.16 ఎమ్.ఎల్.డి. | |
| 3. | హడ్కో ఫేజ్ - | 12 | 12 | 16.04 | 31.38 ఎమ్.ఎల్.డి. | |
| 4. | హడ్కో ఫేజ్ - | 24 | 22 | 417.83 | 181.06 ఎమ్.ఎల్.డి. | 2 స్కీములు - చిత్తూరు మరియు కావలి కొనసాగుచున్నవి. |
| 5. | ప్లాన్ట్ హడ్కో | 04 | 04 | 52.37 | 50.33 ఎమ్.ఎల్.డి. | |
| 6. | న్యూ ప్లాన్ స్కీమ్స్ | 08 | 04 | 4.30 | -- | 4 స్కీములు కొనసాగుచున్నవి. |
| 7. | హడ్కో ఫేస్ - | 38 | -- | -- | -- | 24 స్కీములు కొనసాగుచున్నవి. |
| 8. | ఫ్యూచర్ స్కీమ్స్ | 23 | -- | -- | -- | |
| | మొత్తము | 100 | 55 | 537.155 | 384.79 ఎమ్.ఎల్.డి. | |

- **ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం టౌన్స్ పథకము (ఐ.డి.యస్.ఎమ్.టి.)**

పై పథకము ద్వారా 1995 నుండి 2003 వరకు 41 పట్టణములలో 14.14 కోట్ల





రూపాయల అంచనా వ్యయముతో చేపట్టబడి ఇప్పటి వరకు 5.92 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగినది.

ఈ పథకం క్రింది ఇప్పటి వరకు విడుదల చేసిన నిధుల మరియు వ్యయ పట్టిక

రూ॥ కోట్లలో

| సంవత్సరము | పట్టణముల సంఖ్య | ఆమోదించిన పథకం విలువ | మొత్తం విడుదల చేసిన నిధులు | ఖర్చు | పథకముల అభివృద్ధి | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఆమోదించినవి | పూర్తి చేసినవి | పనులు జరుగుచున్నవి | పనులు చేయుటకు అమోదించినవి | టెండరులో ఉన్నవి | ఎస్టిమేట్లు తయారు చేయవలసినవి | ఎస్టిమేట్లు అమోదమునకు పంపినవి. |
| 1995-1997 | 14 | 5.10 | 3.84 | 2.10 | 114 | 29 | 23 | 0 | 0 | 0 | 0 |
| 1997-2002 | 20 | 7.38 | 1.78 | 0.90 | 152 | 05 | 24 | 6 | 8 | 18 | 79 |
| 2002-2003 | 07 | 1.66 | 0.30 | 0 | 65 | 0 | 0 | 0 | 0 | 0 | 65 |
| మొత్తం | 41 | 14.14 | 5.92 | 3.00 | 331 | 34 | 47 | 6 | 8 | 18 | 144 |





◆ **స్వర్ణజయంతి షహరీ రోజ్‌గార్ యోజన పథకము క్రింది మహిళా స్వయం ఉపాధి:**



రాష్ట్రములోని పురపాలక సంఘములలో 9,96,512 మంది మహిళలచేత 62,282 పొదుపు సంఘాలు మరియు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేయటం జరిగినది.

యస్.జె.యస్.ఆర్.వై పథకం క్రింద 1997-98 సం॥ నుండి 124.30 కోట్లు ఈ క్రింది విధముగా విడుదల చేయడం జరిగినది.

| | |
|---|---|
| 1997 - 98 | 10.00 కోట్లు |
| 1998 - 99 | 16.41 కోట్లు |
| 1999 - 00 | 16.82 కోట్లు |
| 2000 - 01 | 17.84 కోట్లు |
| 2001 - 02 | 4.00 కోట్లు |
| 2002 - 03 | 5.48 కోట్లు |
| 2003 - 04 | 6.84 కోట్లు |




పై నిధులను పట్టణ స్వయం ఉపాధి పథకం, పట్టణ వేతన ఉపాధి పథకం, డ్వాక్రా, పొదుపు సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ మరియు శిక్షణా కార్యక్రమమునకు ఖర్చుచేయడం జరిగినది.



పారిశుధ్య పనులకోసం 165 మహిళా గ్రూపులకు 165 ట్రాక్టర్లు సరఫరా చేసి పారిశుధ్య పనిని అప్పగించటం జరిగినది.

20 డంపర్ ప్లేసర్స్, 4 ఫాగింగ్ మెషిన్స్ మరియు

10 నీటి సరఫరా టాంకర్లను మహిళా గ్రూపులకు ఇవ్వడం జరిగినది.

- **జాతీయ మురికివాడల అభివృద్ధి పథకం (ఎన్.ఎస్.డి.పి.)**

  ఈ పథకం క్రింది 1999 నుండి ఈ విధముగా నిధులు ఖర్చు చేయడం జరిగినది.

  కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం నిధులు 188.74 కోట్లు కాగా 132.87 కోట్లు ఈ క్రింది విధంగా ఖర్చుచేయటం జరిగినది.

- **పురపాలక సంస్థల పనితీరును కొలిచే అభివృద్ధి సూచికలు:**

  పురపాలక సంఘాలు మరియు వాటి ఉద్యోగుల పని తీరును ప్రతినెల మదింపు చేసి తద్వారా వారి సామర్థ్యాన్ని పెంపొందించుటకు ఈ క్రింద తెలుపబడిన అంశములపై అభివృద్ధి సూచికలు ప్రవేశపెట్టడం జరిగినది.

1. పన్నులు మరియు పన్నేతర వసూళ్లు
2. ఎకౌంట్సు పూర్తిచేయుట.
3. వ్యర్థ పదార్థముల తరలింపు
4. త్రాగునీటి సరఫరా
5. రోడ్లను అభివృద్ధి చేయుట, నిర్మించుట
6. మురుగు నీటి కాలువల అభివృద్ధి, నిర్మించుట



7. ఇంకుడుగుంతల నిర్మాణము
8. ఎస్.జె.ఎస్.ఆర్.వై. క్రింద మహిళా సంఘములకు ఋణ సహాయము చేయుట
9. జాతీయ మురికివాడల అభివృద్ధి పథకం అమలు
10. మరుగుదొడ్ల నిర్మాణము
11. సిటిజన్ చార్టర్ - సకాలములో అభ్యర్థనలను పరిష్కరించుట
12. ఇ - సేవాకేంద్రముల ఏర్పాటు





- **ప్రాసెస్ సూచికలు:** ఈ క్రింది వాటిపై కూడా ప్రతినెలా సమాచారం తెప్పించి వీటిలో పురపాలక సంస్థల పనితీరును మదింపు చేయడం జరుగుచున్నది.

1. గౌ॥ ముఖ్యమంత్రిగారి ప్రకటనలపై తీసుకున్న చర్యలు
2. ఫైల్సు పరిష్కారము, క్రమశిక్షణ, కోర్టుకేసులు, ఆడిట్ పేరాలు
3. వార్తా పత్రికల అభియోగములపై చర్యలు
4. సమీక్షా సమావేశాలు
5. పురపాలక సంస్థలలో చేపట్టే ‘అవుట్ సోర్సింగ్ పనులు’

- **సూచికల యొక్క ప్రధానాంశములు**

  అబివృద్ధి నూచికలను నవంబరులో అన్ని శాఖల కంటే ముందుగా ఈ పట్టణాభివృద్ధి శాఖలో ప్రవేశపెట్టడం జరిగినది.

  ప్రతినెలా ఈ సూచికలను సమీక్షచేయుట జరుగుచున్నది. పురపాలక సంఘాల పనితీరును తెలియపరిచే విధంగా వాటిని ఏ, బి, సి లేదా డి గ్రేడ్‌లను ప్రతినెలా ఇవ్వటం జరుగుచున్నది. ‘డి’ గ్రేడ్ పట్టణములకు వారి పని సామర్థ్యాన్ని పెంపొందించుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చుట జరుగుచున్నది.

ఈ అభివృద్ధి సూచికలు ప్రవేశపెట్టిన తరువాత పురపాలక సంఘములలో చెప్పుకోదగిన అభివృద్ధి ఈ క్రిందివివరముల ద్వారా విశదమగుచున్నది.

| వ. నెం. | అభివృద్ధి సూచికపేరు | సాధించిన అభివృద్ధి |
|---|---|---|
| 1. | పన్నులు, పన్నేతర వసూలు | 93.8 శాతం నుండి 98.34 శాతం పెరిగినది. |
| 2. | నీరు - మీరు | 73.38 లక్షల క్యూబిక్ మీటర్లు 6 ఫేజ్‌లలో సాదించటం జరిగినది. |
| 3. | వ్యర్థపదార్థముల తరలింపు | వ్యర్థపదార్థముల తరలింపు 2000 సం॥ములో 86% ఉండగా 2002-03 నాటికి 95%కు పెరిగినది. |
| 4. | చెట్లు నాటు కార్యక్రమము | 2001-02లో 13 లక్షల చెట్లు, 2002-03లో 17 లక్షల చెట్లు నాటుట జరిగినది. |
| 5. | పౌరసమాచార కేంద్రం (జనన మరణ ధృవపత్రములు, భవనముల అమోద పత్రములు, మంచినీటి కుళాయి కనెక్షన్లు, అస్తిపన్ను విధింపు, డోరు నంబరు మొదలగునవి) | 2002-03 నాటికి 93% దరఖాస్తులు పరిష్కరించటం జరిగినది. ఈ పౌర సమాచారకేంద్రము 2000 మేలో ప్రవేశపెట్టడం జరిగినది. |
| 6. | రహదార్లను మెరుగుపర్చుట | 2002-03 నాటికి 898 కి.మీ. క్రొత్త తారు మరియు సిమెంటు రోడ్లు వేయటం జరిగినది. |
| 7. | మురుగునీటి కాలువలను మెరుగుపరుచుట | 2002-03 నాటికి 570 కి.మీ. క్రొత్త మురుగు నీటి కాలువలను నిర్మాణం చేయటం జరిగినది. |
| 8. | అకౌంట్స్ పూర్తి చేయుట | 634 సం॥ముల అకౌంట్సు పెండింగ్‌లో ఉండగా ఒక సం॥ కాలములో 500 సం॥ల అకౌంట్లు పూర్తిచేయబడినవి. మిగిలినవి సెప్టెంబరు 2003 నాటికి పూర్తి కాబడును. |





## ప్రస్తుత సంవత్సరములో పురపాలక అభివృద్ధి నిమిత్తము చేపట్టబడి పూర్తి చేయబోయే పథకముల వివరములు

- 3 లక్షల మంది పట్టణ మహిళలకు 250 కోట్ల ఆర్థిక ఋణ సహాయము చేయతలపెట్టినది.
- 250 కోట్ల ఖర్చుతో పట్టణ ప్రాంతములలో 5 లక్షల మరుగు దొడ్ల నిర్మాణము చేపట్టబడుచున్నది.
- 300 కోట్ల రూపాయలు హడ్కొ ఋణము మరియు 100 కోట్ల రూపాయలను టాక్స్ ఫ్రీ బాండ్లను జారీ చేసి వాటితో స్థానిక సంస్థలలో రోడ్లు, మురుగు నీటి కాలువలు, వాణిజ్య సముదాయములు, వీధి ధీపాలు మొదలగునవి చేపటబడుచున్నవి.
- 219 ఇ - సేవా కేంద్రములకు నూతన భవనములు నిర్మించడం వాటి పేపర్స్ పంపిణీ ఐ.టి. శాఖ వారితో హార్డ్ వేర్ నిర్మించుట జరుగుచున్నది.
- సాంకేతికపరమైన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ మరియు 105 డంపర్ ప్లేసర్స్ పంపిణీ చేయుట, 1575 బిన్స్‌ను 82 మునిసిపాలిటీలలో 10.33 కోట్ల ఖర్చుతో సమకూర్చుడం జరుగుచున్నది.
- 110 మునిసిపాలిటీలలో, 4 కార్పోరేషన్లలో డ్వాక్వా గ్రూపులలో మహిళలకు 'ఫాగింగ్' మెషిన్లు ఇచ్చుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి.
- పరిపాలనా పరమైన ఖర్చును 20 శాతంకు రానున్న రెండు సంవత్సరాలలో తగ్గించుటకు చర్యలు తీసుకోబడుచున్నవి.
- 507 కోట్ల హడ్కో ఋణసహాయంతో ఫేజ్-3 క్రింద 38 మునిసిపాలిటీలలో నీటి సరఫరా పథకములను చేపట్టి అదనంగా 328 యం.యల్.డి. నీరు సరఫరా చేయుటకు చర్యలు తీసుకోబడుచ్నువి.
- 600 కోట్లు డి.ఎఫ్.ఐ.డి. నుండి సహాయము పొంది ఎ.పి.యు.యస్.పి. ద్వారా ఖర్చు చేయుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి.

## ◆ గత 8 సంవత్సరాలలో (1995-96 నుండి 2002-03)117 పురపాలక సంస్థలు సాధించిన ఆర్థిక ప్రగతి గణాంక వివరాలు

రూ॥. కోట్లలో

| సం॥రం | టాక్సులు | నాన్ టాక్సులు | ఎసైన్డ్ టాక్సులు | నాన్‌ప్లాన్ గ్రాంట్లు | ప్లాను గ్రాంట్లు | అప్పులు | మొత్తం వనరులు | అభివృద్ధి శాతం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1995-96 | 135.26 | 183.54 | 125.54 | 9.42 | 53.61 | 4.69 | 512.05 | -- |
| 1996-97 | 154.53 | 197.60 | 155.03 | 16.44 | 56.48 | 6.15 | 586.23 | 14.49 |
| 1997-98 | 170.43 | 231.52 | 177.81 | 15.78 | 65.20 | 15.61 | 676.35 | 15.37 |
| 1998-99 | 187.03 | 295.13 | 211.41 | 20.58 | 148.90 | 4.96 | 868.02 | 28.34 |
| 1999-00 | 215.89 | 295.39 | 230.83 | 29.53 | 187.38 | 4.34 | 963.35 | 10.98 |
| 2000-01 | 261.01 | 367.69 | 253.55 | 29.00 | 126.63 | 2.90 | 1040.79 | 8.04 |
| 2001-02 | 323.04 | 394.42 | 279.21 | 38.63 | 324.28 | 3.07 | 1362.65 | 30.93 |
| 2002-03 | 434.75 | 421.83 | 389.56 | 79.87 | 300.27 | 11.45 | 1637.72 | 20.19 |

మొత్తము మీద 2002-03 సంవత్సరమునకు 1995-96 సంవత్సరముతో సరిపోలిస్తే మొత్తము ఆర్థిక వనరుల శాతం 219.83 పెరుగుట జరిగినది.





## 117 పురపాలక సంస్థలలో స్వంత ఆర్థికవనరులలో సాధించిన ప్రగతి

రూ॥. కోట్లలో

| సంవత్సరం | టాక్సులు | అభివృద్ధి శాతం | నాన్ ట్యాక్సులు | అభివృద్ధి శాతం |
|---|---|---|---|---|
| 1995-96 | 135.26 | -- | 183.54 | - |
| 1996-97 | 154.33 | 14.25 | 197.60 | 7.66 |
| 1997- 98 | 170.43 | 10.29 | 231.52 | 17.17 |
| 1998-99 | 187.03 | 9.74 | 295.13 | 27.48 |
| 1999-00 | 215.89 | 15.43 | 295.39 | 0.09 |
| 2000-01 | 261.01 | 20.90 | 367.69 | 24.48 |
| 2001-02 | 323.04 | 23.76 | 394.42 | 7.27 |
| 2002-03 | 434.75 | 34.58 | 421.83 | 6.95 |

మొత్తము టాక్సు, నాన్ టాక్సుల ద్వారా పురపాలక సంస్థలకు లభించే స్వంత వనరులతో సాధించిన ప్రగతి - 168.69%

**ప్రభుత్వము (1995-96) నుండి విడుదల చేసిన గ్రాంట్లు, మరియు అసైన్డ్ టాక్సులలో సాధించిన ప్రగతి**

రూ॥. కోట్లలో

| సంవత్సరం | అసైన్డ్ టాక్స్ | అభివృద్ధి శాతం | ప్లాన్ మరియు నాన్‌ప్లాన్ గ్రాంట్స్ | అభివృద్ధి శాతం |
|---|---|---|---|---|
| 1995-96 | 125.54 | -- | 63.02 | -- |
| 1996-97 | 155.03 | 23.49 | 72.92 | 15.71 |
| 1997- 98 | 177.81 | 14.70 | 80.98 | 11.05 |
| 1998-99 | 211.41 | 18.90 | 169.48 | 109.29 |
| 1999-00 | 230.83 | 9.18 | 216.91 | 27.98 |
| 2000-01 | 253.55 | 9.85 | 155.63 | 28.25 |
| 2001-02 | 279.21 | 10.12 | 362.91 | 133.20 |
| 2002-03 | 389.56 | 39.52 | 380.14 | 4.75 |

*2002-03 సంవత్సరమునకు 1995-96 సంవత్సరములతో సరిచూసిన యెడల అసైన్డ్ టాక్సులలో ప్రగతి - 210.31%*

*గ్రాంటులలో ప్రగతి - 503.16%*





# ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదల సదుపాయాల పథకం

- ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదల సదుపాయాల పథకం ఎపియుఎస్‌పి. ఆంధ్రప్రదేశ్-బ్రిటీష్ ప్రభుత్వం వారి డిఎఫ్ఐడిల మధ్య వినూత్న భాగస్వామ్యంతో ఏర్పాటు చేయబడింది. ఇది రూ? 745 కోట్ల గ్రాంటుతో మన రాష్ట్రంలో 32 క్లాస్ 1 మున్సిపాలిటీలలో అమలు జరుపుతున్నాము. పై గ్రాంటులో సూమారు 71 శాతము సహాయము ఆర్థిక రూపములోను 29 శాతము సాంకేతిక సహాయము రూపములో ఉంటుంది. ఈ పథకము మన రాష్ట్రంలో 22 లక్షల పేదలకు ఉపయోగపడుతుంది.

  ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశములు మూడు :

  - పురపాలక సంఘాలలో - సంస్కరణలను ప్రేరేపించుట
  - పేదప్రజల డిమాండ్‌ల ఆధారంగా పర్యావరణ మౌళిక సదుపాయాలను సమకూర్చుట.
  - పేదరిక తగ్గింపుకు సామాజిక సంస్థలను పటిష్టం చేయుట.

- గౌరవ ముఖ్యమంత్రి గారిచే రాజమండ్రిలో సెప్టెంబర్, 2000లో ప్రారంభించబడ్డ ఈ పథకం 6-7 సంవత్సరాలలో అమలుపరచాల్సి ఉంది. ముందుగా ఈ పథకాన్ని రాజమండ్రి, చిత్తూర్, కుతుబుల్లాపూర్‌లలో ప్రయోగాత్మకంగా (పైలెట్ టౌన్లుగా) అమలు చేస్తూ పథకంలో కొన్ని మార్పులు చేర్పులననుసరించి, బేసిక్ మాప్ గైడ్‌లైన్సును మే 2001న ఆమోదించడం జరిగింది. 1991 జనాభా లెక్కల ప్రకారం 32 క్లాస్ 1 పట్టణాల్లో (అంటే లక్ష జనాభా దాటిన పట్టణాలు) అమలు చేస్తున్నాం.

  క్రొత్తగా మరో పది పట్టణాల కోసం కోరాము.

- ఈ పథకాన్ని 2001 జానాభా లెక్కల ప్రకారం మరో పది పట్టణాలకు కూడ విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరింది. అవి: అదిలాబాద్, కాప్రా, ఉప్పల్, శేరిలింగపల్లి, రాజేంద్రనగర్, ఆల్వాల్, నల్గొండ, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, ఎమ్మిగనూర్/ధర్మవరం.

✦ ఎపియుఎస్‌పి ప్రాజెక్ట్ కాంపోనెంట్ 1 (సి1) పురపాలక సంస్కరణలు - రూ. 120 కోట్లు విలువ కాంపోనెంట్ 1 పురపాలక సంస్కరణల ద్వారా వాటి పనితీరును మెరుగు పరచడం ముఖ్యమైనది. ఇందులో మున్సిపాలిటీలలో రెవిన్యూ పెంపుదల, వాటికి అభివృద్ధి ప్రణాళిక, సక్రమంగా అక్కౌంట్, ఆడిటింగ్ చేయడం, అందరి సిబ్బందికి శిక్షణ మొదలైనవి ఉన్నాయి. దీనికోసం రూ. 120 కోట్లను వెచ్చిస్తారు.

కాంపోనెంట్ 2 (సి2) మురికివాడలలో మౌళిక సదుపాయాలు రూ. 525 కోట్లు విలువ:

కాంపోనెంట్ 2 - ఎన్నిక చేసిన మురికివాడలలో నీటి సరఫరా, రోడ్లు, డ్రైన్లు, వీధిదీపాలు, పారిశుధ్యంవంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తారు. దీని కోసం రూ. 525 కోట్లు ఖర్చు చేస్తారు.

కాంపోనెంట్ 3 (సి3) పట్టణాల్లోని సామాజిక సంస్థల పటిష్టత రూ. 100 కోట్లు విలువ :

కాంపోనెంట్ 3 మున్సిపాలిటీలలోని సామిజిక, స్వఛ్ఛంద సేవా సంస్థలన్నింటినీ, పేద మహిళా సంఘాలన్నింటినీ పటిష్ట పరచడం. ప్రస్తుతం డిఎఫ్ఐడి వారు నియమించిన కన్సల్‌టెంట్ల ద్వారా నిర్వహింపబడుతున్న ఈ విభాగం త్వరలోనే ఎపియుఎస్‌పి ఆధీనంలోకి రానుంది..

ఈ పథకంలోని నిధులు పొందడానికి మున్సిపల్ కార్యాచరణ ప్రణాళిక (ఎమ్ఎపిపి) తయారు చేయడం తప్పనిసరి. ఈ ఎమ్ఎపిపి ప్రజలందరి సహకారం, సలహాలపై తయారుచేయాలి. మ్యాప్ (ఎమ్ఎపిపి) తయారీ ప్రక్రియ దాదాపు 5-6 నెలలు పడుతుంది. అన్ని మున్సిపాలిటీలలో ఎమ్ఎపిపి ఆమోదం తప్పనిసరి. ఇప్పటివరకూ 32 మున్సిపాలిటీలలో ఎమ్ఎపిపి ఆమోదించబడింది.

ఎపియుఎస్‌పిలో మొదటి కార్యాచరణ ప్రణాళిక (ఎమ్ఎపిపి)లో ఈ విధంగా ఖర్చుచేయగలము.

సి1 క్రింద రూ. 47.85 కోట్లు

సి2 క్రింద రూ. 128.75 కోట్లు

కాంపోనెంట్ సి1 కోసం రెండు జాతీయ కన్సల్టెంట్లను సెప్టెంబర్, 2002లో నియామకం చేయడమైనది. వీరి పని 12 నెలల వరకు ఉంటుంది.





సి1 కాంపోనెంట్ క్రింద 21 మున్సిపాల్టీలకు రెండు జాతీయ స్థాయి సంస్థలను కన్సల్‌టెంట్లుగా సెప్టెంబర్, 2002లో నియమించాము. వారు మున్సిపాలిటీలలో ఆర్థిక పరిపుష్టికి, ఆస్తుల వివరాలను, వాటి సద్వినియోగం, అకౌంటింగ్ జిఐఎస్ ద్వారా బేస్‌మాప్‌లు, తయారు, అధ్యయన పర్యటనలకు తగు ఏర్పాట్లు చేస్తారు. ఈ సి1 క్రింద వీరు పై కార్యక్రమములను దాదాపు 12 నెలలో చేయవలసివుంటుంది.

ఇందులో ఖర్చును డిఎఫ్ఐడి వారు కన్సల్టెంట్సుకు డైరెక్టుగా పేమెంటుచేస్తారు.

ఆ సంస్థలు : ఆసి క్రింది 11 పట్టణాలు, ఓఆర్‌జి మార్గ్ క్రింద 10 పట్టణాలు :

1. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా :

   మున్సిపాలిటీలు : చిత్తూరు, తిరుపతి, హిందూపూర్, ఖమ్మం, కుతబుల్లాపూర్, తెనాలి, కుకట్‌పల్లి, రామగుండం, గుంటూరు, కాకినాడ, మచిలీపట్నం.

2. ఆర్గ్ - మార్గ్ గ్రూప్ :

   మున్సిపాలిటీలు : అనంతపురం, నంద్యాల, గుంతకల్, ఎల్‌బినగర్, రాజమండ్రి, మహబూబ్‌నగర్, మల్కాజ్‌గిరి, వరంగల్, ఏలూరు, విజయనగరం.

మిగిలిన పట్టణాలకు (11) గాను కన్సల్టెంట్లు త్వరలో నియమించబడతారు.

## 2003-2004 ఆర్థిక సంవత్సర ప్రగతి

| విభాగము | 2004 మార్చి వరకు బడ్జెటు | బేసిక్ మాప్‌లో ఆమోదం పొందింది. | ఖర్చు |
|---|---|---|---|
| సి1 విభాగము | 56.60 | 47.85 | 41.08 |
| సి2 విభాగము | 227.75 | 128.75 | 25.70 (53.10 కోట్ల విలువగల పనుల పూర్తి) |
| సి3 విభాగము | 28.05 | - | 2.50 |
| పథకం పాలనా విభాగము | 2.80 | - | - |
| మొత్తం 316.20 | 176.60 | 91.35 | |

సి1 కాంపోనెంట్ క్రింద ఇ-సేవ సెంటర్లను కూడ నెలకొల్పనున్నాం. 32 పట్టణాల్లో మొత్తము 114 ఇ-సేవా సెంటర్లను మంజూరు చేయడమైనది. పై సేవా సెంటర్స్ నిర్మాణము సెప్టెంబర్ లోగా పూర్తికాగలదు.

సి2 కాంపోనెంట్ క్రింద పట్టణ పేదప్రాంతాలలో రోడ్లు, కాలువలు, వీధిదీపాలు మరియు నీటిపరఫరా కార్యక్రమాలకి మంజూరి చేయడమైనది. ఇప్పటివరకూ దాదాపు 1163 ఇంజనీరింగ్ పనులకుగాను రూ. 107.40 కోట్లకు అంచనాలను ఆమోదించడం జరిగింది. ఇందులో 476 పనులు రూ. 25.70 కోట్లతో పూర్తైనాయి. మరో రూ. 76.99 కోట్ల విలువగల 645 పనులు నిర్మాణ ధశలో ఉన్నాయి. ఇంకనూ రూ. 9.98 కోట్ల విలువగల 32 పనులు టెండర్ దశలో ఉండగా రూ. 1.78 కోట్ల విలువగల 10 పనులకై టెండర్లు పిలువవలసి ఉన్నాయి.

### సి2 ప్రగతి (32 పట్టణాల ప్రగతి)

| సూచిక | జనవరి 2003 స్థితి | | ప్రస్తుత స్థితి | |
|---|---|---|---|---|
| | పనుల సంఖ్య | విలువ | పనుల సంఖ్య | విలువ |
| ఇసి ఆమోదం | 1198 | 123.75 | 1225 | 128.75 |
| సాంకేతిక ఆమోదం | 887 | 83.07 | 1163 | 107.40 |
| పనుల పూర్తి | 107 | 6.49 | 476 | 25.70 (53.10 కోట్ల విలువగల పనుల పూర్తి) |
| టెండరు దశ | 393 | 57.37 | 32 | 2.92 |





### సి2 ప్రగతి (32 పట్టణాల గ్రేడింగ్)

| గ్రేడు | సంఖ్య | మున్సిపాలిటీ, పేరు |
|---|---|---|
| ఎ. | 7 | రాజమండ్రి, తెనాలి, గుడివాడ, ఏలూరు, రామగుండం, యల్.బి. నగర్, కుతుబుల్లాపూర్ |
| బి. | 12 | కాకినాడ, గుంటూరు, మచిలీపట్టణం, విజయనగరం, అనంతపూరు, హిందూపూర్, చిత్తూరు, కర్నూలు, తిరుపతి, ఖమ్మం, మహబూబ్‌నగర్, మల్కాజ్‌గిరి |
| సి. | 11 | ఒంగోలు, గాజువాక, భీమవరం, గుంతకల్, కడప, ప్రొద్దుటూరు, ఆదోని, నంద్యాల, నిజామాబాదు, కుక్కట్‌పల్లి, వరంగల్ |
| డి. | 1 | కరీంనగర్ |

నోటు : నెల్లూరు పట్టణంలో సి2 పనులు ప్రారంభదశలో ఉన్నాయి.

### ఈ పథకం ఆమలులోని తరువాతి దశ సమగ్ర మున్సిపల్ కార్యాచరణ ప్రణాళిక (CMAPP) రూపకల్పన ఆమలు :

బేసిక్ మాప్ అమలులో కనీస అర్హతలైన

1). ఆర్థిక పెంపుదల కార్యాచరణ ప్రణాళిక కింద కనీసం 70 శాతాన్ని లక్ష్యాన్ని సాధించడం.

2). ప్రమాణాలకనుగుణంగా మౌళిక సదుపాయాల పనులలో కనీసం 40 శాతం పూర్తి గావించడం.

3). సి2 విభాగంలో గల మౌళిక సదుపాయాల పనులలో కనీసం 70 శాతం పనులకు వర్క్ ఆర్డర్లు జారీ చేయడం.

మొదలైన లక్ష్యాలు సాధించిన పట్టణాలకి సిమాప్ రూపకల్పనకు అవకాశం

కల్పించడమైనది. సిమాప్‌లో పట్టణాలు మరింత విస్తృతమైన ప్రతిపాదనలను రూపొందించుకొని బేసిక్ మాప్ కంటే ఎక్కువ మొత్తంలో నిధులు పొందగల అవకాశముంది. పైగా బేసిక్ మాప్ కంటే భిన్నంగా సిమాప్‌లో మున్సిపాలిటీలు సామాజిక అభివృద్ధికై కూడ ప్రతిపాదనలను పొందుపర్చుకోవచ్చు, సవివరమైన సామాజిక ప్రతిపాదనలను తయారుచేయు ప్రక్రియలో భాగంగా పట్టణ పేదప్రాంతాలలో సర్వే, భాగస్వామ్య సూక్ష్మ స్థాయి పద్ధతులను ఉపయోగించవలసి ఉంటుంది.

బేసిక్ మాప్ అమలుపై జరిపిన సమీక్షలో దాదాపు 20 పట్టణాలు సిమాప్ అమలు అర్హతను సాధించాయని వెల్లడయింది. ఇందులో కుత్‌బుల్లాపూర్, తెనాలి పట్టణాలు ఇప్పటికే సిమాప్‌ను రూపొందించి జులై, 2003లో జరిగిన ఎపియుఎస్‌పి సాధికారిక కమిటీ (EC) ఆమోదించడం జరిగింది. మిగిలిన పట్టణాలలో సిమాప్ నిర్మాణ ప్రగతి వివిధ దశలలో ఉంది.

ముగింపు:

సిమాప్ దశలో మున్సిపాలిటీలను మరింత బలోపేతం చేసి మున్సిపల్ సంస్కరణలను వేగవంతం చేయడానికై ఈ క్రింది, సలహా, సహాయ కార్యక్రమాలు చేపట్టడమైంది.

- వివిధ రకాలైన వర్క్‌షాప్‌లు, శిక్షణా తరగతుల నిర్వహణ
- 32 పట్టణాలలో 130 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్ల నియామకం
- మున్సిపాలిటీలలో మున్సిపల్ సమాచార మరియు పనితీరు అధికారులను (MIPO) నియమించి UPA సెల్ పటిష్టపర్చి కంప్యూటరీకరణను వేగవంతం చేయడం.
- మున్సిపల్ వైద్యాధికారులు (MHOs), మున్సిపల్ అకౌంట్స్ మరియు ఆర్థిక సలహాదారుల నియామకం.